# కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 4**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9వ తేదీన జగనన్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ప్రసాదరావు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. సమ్మె ఆవశ్యకతను నాయకులకు వివరించారు. అన్ని వర్గాల కార్మికులు సమ్మెలో పాల్గొనేలా సమాయత్తం చేయాలని సూచించారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం ఉద్యమించకుంటే కార్మికుల భవిష్యత్తు అంధకారమేనని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, రేవతి తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్ట్





**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 4**

మహిళలను మోసం చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఒంటరి మహిళలను టార్గెట్ చేసి మాయ మాటలు చెప్పి వారి వద్ద నుంచి నగలు, నగదును అపహరిస్తున్న గుజరాతి కిషన్(24), శ్యామ్ లాల్ (30), వారికి సహకరిస్తున్న బాలుడిని అరెస్టు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.11 లక్షలు విలువచేసే 114 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీకాళహస్తిలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం




**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 4**

శ్రీకాళహస్తి పీఆర్ గెస్ట్ హౌస్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం విజన్-2047 కార్యాచరణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన, జరగాల్సిన అభివృద్ధి గురించి, చదువుకున్న యువతకు ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాలపై చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో తాగునీరు, పాఠశాలలు, రోడ్ల పరిస్థితిపై చర్చించామని అన్నారు.

# ఇంటింటి ప్రచారంలో తెలుగు తమ్ముళ్లు......

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా....**



**సీతారాంపురం, పెన్ పవర్ జులై 4**

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపుతో సుపరిపాలనలో తొలి అడుగుఇంటింటి ప్రచారం లో బాగంగా సీతారామపురం మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాస్ బాబు(విక్కీ) ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల సీతారామపురంలోని కోటవీధి లో ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక పింఛన్ పంపిణీ మన రాష్ట్రంలోనే జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మూడు వేల పెన్షన్ 4000 రూపాయలు, వికలాంగుల పెన్షన్ 6000, డయాలసిస్ పేషెంట్లకు 15000 రూపాయలు క్రమం తప్పకుండా ఒకటవ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అద్భుతమైన తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించి అక్క చెల్లెమ్మల కళ్ళలో ఆనందం చూసిన ప్రభుత్వం తెలుగుదేశం అన్నారు. రాష్ట్రంలో గుంతల మయంగా ఉన్న రోడ్లను బాగు చేయడమే కాకుండా, రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఏ ఇంటికెళ్లిన ఆడపడుచులు ఆనందంగా ఆహ్వానించి మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ ఆశీర్వాదాలు అందించారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో సీతారాంపురం యువ నాయకులు తోట మాలాద్రి, పసుపులేటి కిరణ్, సుభాని , కొత్త కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి తధాగాతుడు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి

## డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన రెడ్ క్రాస్

**కావలి పెన్ పవర్ - ( ఆర్సి ఇంచార్జ్ ) జులై 4**

విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యాదాత స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి కొన్ని లక్షల మందికి విద్యదానం చేసి వారి జీవితాలకు సార్థకతను చేకూర్చారని ప్రముఖ వైద్యులు, కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ లో డిఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈరోజు కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వైద్యులు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొని డిఆర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మిన దొడ్ల రామచంద్రారెడ్డి విశ్వోదయ విద్యాసంస్థలను స్థాపించి, లక్షలాది మంది జీవితాలకు సార్ధకతను కల్పించారని పేర్కొన్నారు. విశ్వోదయ, జవహర్ భారతి, విట్స్ సంస్థలలో చదివినవారు వివిధ రాష్ట్రాలలో జిల్లా కలెక్టర్ల గాను, పోలీసు అధికారులు గాను మరియు ఉన్నత స్థానాలలో ఉన్నారని, వందలాది మంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి కావలి పట్టణంలో మొట్టమొదటి రెడ్ క్రాస్ సభ్యులని, విశ్వోదయ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలలో జూనియర్ రెడ్ క్రాస్ శాఖలు





ప్రారంభింపజేసి, పట్టణంలో రెడ్ క్రాస్ ఉద్యమానికి బీజం వేశారని అన్నారు. ప్రముఖ రక్తదాత, తదుపరి జమీన్ రైతు సంపాదకులు పెళ్ళకూరి గోపికృష్ణకు జవహర్ భారతి కళాశాలలో ఉద్యోగం ఇవ్వడం ద్వారా కావలిలో రక్తదానం పై అవగాహన పెంచారని అన్నారు. విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఈ సంవత్సరం రక్తదాన శిబిరాల నిర్వహణలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రపంచ రక్తదాన దినోత్సవ అవార్డు సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సివిల్ ఇంజనీర్ అలహరి శ్రీనివాసకుమార్, డాక్టర్ కె మాధవరెడ్డి మాట్లాడారు. అనంతరం తలసేమియా డే కేర్ సెంటర్ లో చికిత్స పొందుతున్న బాలలకు మందులు, పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తలసేమియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, ఐయంఏ ప్రతినిధి డాక్టర్ నళినిపద్మ, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, రెడ్ క్రాస్ రక్తకేంద్రం, తలసేమియా డే కేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి అభివృద్ధికి టాటా గ్రూప్‌తో కీలక ప్రతిపాదనలు -ఎంపీ మద్దిల గురుమూర్తి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 4**

ముంబయిలో టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌ను తిరుపతి పార్లమెంటు సభ్యులు డా. మద్దిల గురుమూర్తి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి అభివృద్ధికి సహాయపడే ముఖ్య అంశాలపై విజ్ఞాపన పత్రాలు అందజేశారు. తిరుపతిలో టాటా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, బిపిఓ ఏర్పాటుకు విజ్ఞప్తి. తిరుపతి జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా, ఐజర్, ఐఐటి, విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కాలేజీలతో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ ప్రాంత యువతకు అత్యాధునిక రంగాలు అయినటువంటి డిజిటల్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్, సేవా రంగాలలో శిక్షణ కల్పించే టాటా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అవసరమని తెలిపారు. అదే విధంగా బిపిఓ కేంద్రం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని పేర్కొన్నారు. కలంకారి ప్రాచీన కళకు టాటా ఫ్యాషన్ ద్వారా ప్రోత్సాహం ఇవ్వండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాచీన కళ అయిన కలంకారీ నేటి ప్రపంచ ఫ్యాషన్ రంగంలో తగిన గుర్తింపు పొందడం లేదని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన కళను పునరుజ్జీవింపజేసేందుకు టాటా క్లిక్, వెస్ట్సైడ్ వంటి టాటా ఫ్యాషన్ సంస్థల ద్వారా కలంకారీ ఉత్పత్తులను ఆధునిక డిజైన్‌లతో తయారు చేసి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా కలంకారీ కళాకారులకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కలుగుతాయని, అలాగే భారతీయ సాంస్కృతిక సంపదను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందేలా చేసే అవకాశం ఉంటుందన్నారు. **తిరుపతి నుండి కువైట్, గల్ఫ్ దేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించండి** రాయలసీమకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నారని, అయినా తిరుపతి నుండి నేరుగా అంతర్జాతీయ విమాన సర్వీసులు లేవని ఎంపీ గుర్తు చేశారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ద్వారా తిరుపతి నుండి కువైట్, కతార్, సౌదీ అరేబియా, యూఏఈలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించాలని కోరారు. ఇది స్థానికుల ప్రయాణ దూరాన్ని తగ్గించడమే కాకుండా, భక్తుల రాకపోకలు, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ మూడు ప్రతిపాదనలు తిరుపతి ప్రాంత అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ఎంపీ టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కి వివరించగా సానుకూలంగా స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చారని ఎంపీ గురుమూర్తి తెలిపారు.

# చెట్లను నాటండి.... ప్రకృతిని కాపాడండి.



**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 4 :**

తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు లత, దుర్గాప్రసాద్, నాగేశ్వర్ నాయక్, శివరంజని అభ్యర్థన మేరకు పాఠశాల ఆవరణలో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మొక్కలను శుక్రవారం నాటడం జరిగినది. వ్యవస్థాపకులు కేశవులు మాట్లాడుతూ"చెట్లంటే మన ఊపిరి మన ఊపిరికి స్వచ్ఛమైన ఆక్సి జన్ అందించాలి అంటే మొక్కలు చాలా అవసరం ..కావున మనం మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటే ఈరోజు మీరు నాటిన మొక్కలే రేపు పెద్ద వృక్షంగా మారి ఎందరికో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుతోపాటు ప్రకృతి పరిరక్షణ కూడా నేర్చుకుంటే మీరు నిజమైన హీరోలవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరంజని, సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సోల్జర్స్, లక్కీ, గుర్రప్ప, చెంగల్ రాయల్, హేమంత్,సుకుమార్, దేవ, లోకేష్, ఢిల్లీ, మౌళి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# 15 లీటర్ల నాటుసారా పట్టివేత, ఒక మహిళ అరెస్ట్.



**బిట్రగుంట పెన్ పవర్ - జులై 4**

అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలపై ప్రొహిబిషన్ - ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపింది. శుక్రవారం జరిగిన దాడుల్లో అధికారులు 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ఒక మహిళను అరెస్ట్ చేశారు. నెల్లూరు ప్రొహిబిషన్ - ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్, కావలి ప్రొహిబిషన్ - ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్ పి. అనితల పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి. బోగోలు మండలం చెంచులక్ష్మిపురం గ్రామంలో నాటుసారా కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో వల్లకి యోహాన్, పోలిశెట్టి లక్ష్మి ప్రసన్న నాటుసారా కలిగి ఉండగా గుర్తించారు. అధికారులను చూసి యోహాన్ పరారవగా, పోలిశెట్టి లక్ష్మి ప్రసన్న పట్టుబడింది. ఆమె వద్ద నుంచి 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మి ప్రసన్నను వెంటనే అదుపులోకి తీసుకొని కావలి ప్రొహిబిషన్ %ఇ% ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనంతరం ఆమెను రిమాండ్ నిమిత్తం కావలి అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ముందు హాజరుపరిచారు. ఈ దాడుల్లో ప్రొహిబిషన్ - ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి అల్లూరి

## - ఘనంగా 128వ జయంతి వేడుకలు

## - సీతారామరాజు గొప్ప స్వతంత్ర సమరయోధుడు

**తిరుపతి/పెన్ పవర్/జూలై 4 :**

సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారతదేశంలో గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుల్లో అల్లూరి సీతారామరాజు గొప్ప యోధుడిని, క్షత్రియ జాతి గర్వించదగ్గ వీరుడని, సాయుధ పోరాట ధీరుడని, మన్యం వీరుడని, స్వాతంత్ర్య సమరానికి అగ్నిజ్వాల అంటించిన అల్లూరిని ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని తిరుపతికి చెందిన క్షత్రియ సోదరులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ సమావేశ మందిరంలో స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్షత్రియ సోదరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, స్వాతంత్ర సంగ్రామంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అల్లూరి జయంతి ని జాతీయ పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని నగర పరిధిలో ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి నెల చివరి ఆదివారం నగర పరిధిలో క్షత్రియ సోదరులు సమావేశాన్ని నిర్వహించి క్షత్రియుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక రాజులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రణాళికలు



రూపొందించి అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ఈ జయంతి వేడుకల్లో క్షత్రియ సోదరులు రుక్మాంగదరాజు, నవీన్ రాజు, గిరి రాజు, శంకర్ రాజు, మణి రాజు, మాధవ రాజు, బంగారు రాజు, శేఖర్ రాజు, వెంకటేశ్వర్లు రాజు, ప్రసాద్ రాజు, అరుణ, నీరజ, అశ్విని, వెంకట మునిరాజు, రఘు వర్మ, ఉమా శంకర్ రాజు, బాలకృష్ణ, రమేష్ రాజు, వేణుగోపాల్ రాజు, సుకుమార్ రాజు, సాయి కృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి - ఎమ్మెల్యే -సమస్య మీది - పరిష్కారం నాది

## 8వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**కావలి పెన్ పవర్ - (ఆర్సి ఇంచార్జ్) జులై 4**

కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందని, కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి నెలకొందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే పట్టణంలోని 8వ వార్డు చింతం వారి వీధిలోని 96, 97 బూత్ లలో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నెమాల అన్నపూర్ణమ్మ నేత్రదానం



**కావలి పెన్ పవర్ - ( ఆర్సి ఇంచార్జ్ ) జులై 4**

మాజీ ఏయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతృమూర్తి మన్నెమాల అన్నపూర్ణమ్మ ( 90 ) మరణానంతరం నేత్రదానం చేశారు. గురువారం రాత్రి ఆమె మరణించిన వెంటనే సుకుమార్ రెడ్డి రెడ్ క్రాస్ సభ్యులకు సమాచారమిచ్చి తమ తల్లి కార్నియాలను సేకరించాలని కోరారు. జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు, అభయం సేవా సంస్థ నిర్వాహకులు ఇలింద్ర శ్రీవాణి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి నేత్రాలను అందజేశారు. యల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ సునీల్ తన సిబ్బందితో వచ్చి సకాలంలో కార్నియాలను సేకరించారు. ఈ సందర్బంగా రెడ్ క్రాస్ మరియు అభయం సేవా సంస్థ ప్రతినిధులు శ్రీవాణి, రవిప్రకాష్, కలికి శ్రీహరి రెడ్డి సుకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయగా, సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ, 90 సంవత్సరాల తమ తల్లి అన్నపూర్ణమ్మ కళ్ళు మరో ఇద్దరికీ చూపు కల్పించడం తమకు సంతోషం మరియు గర్వంగా ఉందని అన్నారు. ఇకపై తాను నేత్ర, అవయవదాన ఉద్యమాలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

## మాజీ ఏఎంసి మాతృమూర్తికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే




**కావలి పెన్ పవర్ (ఆర్సి ఇంచార్జ్) జులై 4**

కావలి మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం కావలి పట్టణంలోని సుకుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని అన్నపూర్ణమ్మ భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## నా కుమార్తెను హత్య చేసి చంపేశారు..

**శవంతో పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన..**
**నా కుమార్తె ది ఆత్మహత్య కాదు హత్య ..**
**కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి..**
**మృతురాలి తల్లి పోలీస్ స్టేషన్ ఎదుట**
**శవంతో నిరసన, ఆందోళన..**
**రెండు వర్గాల మధ్య ఘర్షణ..**






**పెళ్లకూరు :పెన్ పవర్, జులై 4**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని పునబాక గ్రామంలో బుధవారం అమాస దుర్గ అనే మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనలో ఆమె కుటుంబీకులు శ్రీకాళహస్తికి తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో స్విమ్స్ వైద్యశాలకు తరలించారు. వైద్యం ఫలించక మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని గురువారం సొంత గ్రామానికి తీసుకొచ్చారు. అంతలోగా ఆ గ్రామంలోని కొందరు దుర్గా చనిపోవడానికి కారణం స్వతహాగా ఆత్మహత్యకు పాల్పడలేదని కొందరు ఆ గ్రామంలో అక్రమ సంబంధం అంటగట్టి కొట్టడంతో పురుగుమందు తాగిందని బంధువులు ఎదుట బహిర్గతం చేశారు. విషయం తెలుసుకున్న బంధువులు ఆత్మహత్యకు పాల్పడానికి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని శుక్రవారం శవంతో పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన, ఆందోళన కార్యక్రమానికి దిగారు. మృతురాలి భర్త, తల్లి, వారి బంధువులు, నిరసన చేస్తుండగా వారికి సంఘీభావంగా నిలిచి ఆ గ్రామానికి చెందిన యాగాని బెన్నీ అధికారులను డిమాండ్ చేస్తూ ఇది ఆత్మహత్య కాదు హత్తే ప్రధాన కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆందోళన కార్యక్రమంలోపోలీసులను డిమాండ్ చేశారు. కొత్తగా తిరిగి ఫిర్యాదు స్వీకరించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ నిరసన సంఘటన జరుగుతుండగా అదే గ్రామానికి చెందిన కొందరు యాగాని బెన్నీ పై భౌతిక దాడులకు దిగి గాయపరిచారు. అక్కడనుండి పరారయ్యారు. ఈ ఇవ్వాదాస్పద సంఘటనపై మృతురాలి బంధువులు ఒకవైపు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా వీరికి న్యాయం చేయాలంటూ సంఘీభావం తెలిపిన యగాని బెన్నీ పై దాడికి దిగిన పలువురుపై ఫిర్యాదు చేశారు. ఈ వివాదాస్పద సంఘటన కు విచారణ నిమిత్తం సీఐ సంగమేశ్వర రావు, ఎస్సై ఆదిలక్ష్మి, ఎస్ఐ నాగరాజు ఇరు వర్గాలను స్టేషన్ ఆవరణము నుండి పంపించి శాంతియుత వాతావరణం నెలకొల్పారు. ఈ సంఘటనపై ఎస్ఐ నాగరాజు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

## గణపర్తికి నామినేటెడ్ కీర్తి వరించేనా!



**గూడూరు, పెన్ పవర్, జులై 4**

చిట్టమూరు గ్రామానికి చెందిన గణపర్తి కుటుంబం 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి వీర విధేయులుగా సేవలందిస్తున్నారు. 1989లో చిట్టమూరు మండల పరిషత్ అధ్యక్షులుగా గెలిచిన మార్కండెయుల నాయుడు రాజకీయ రంగంలో విశేష సేవలందించారు. ఆయన మరణానంతరం, కుటుంబ సభ్యులు సుబ్రహ్మణ్యం నాయుడు, కిషోర్ నాయుడు పార్టీ జెండాను ఉంచేందుకు కృషి చేశారు. గణపర్తి కిషోర్ నాయుడు 1995 నుండి వివిధ కీలక పదవుల్లో పనిచేసి, మూడు సార్లు చిట్టమూరు మండల టీడీపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన నాయకత్వంలో యువగళం పాదయాత్ర విజయవంతమవడమే కాక, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విజయంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాక, ప్రభుత్వ కార్యాలయాల కోసం 12 ఎకరాలు, హైస్కూల్, బీసీ కాలనీ, బస్టాండ్, రోడ్డు, టవర్ నిర్మాణం కోసం భూములను విరాళంగా ఇచ్చిన గణపర్తి కుటుంబం, చంద్రబాబు పట్ల తన అపార భక్తిని వ్యక్తం చేస్తూ జైలు సమయంలో మహా యాగం నిర్వహించడం వంటి సేవలతో గుర్తింపు పొందారు. ప్రస్తుతం రాష్ట్ర నామినేటెడ్ చైర్మన్ పదవికి గణపర్తి కిషోర్ నాయుడు పేరును టీడీపీ అధిష్టానం పరిగణనలోకి తీసుకుందన్న వార్తల నేపథ్యంలో, ఈ పదవికి ఆయన అర్హులని స్థానిక ప్రజలు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## వంగవీటి మోహన రంగాకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ - (ఆర్సి ఇంచార్జ్) జులై 4**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పట్టణంలోని మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డుపై గల వంగవీటి మోహన రంగా కాంశ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. రంగా మనకు దూరమై 37 ఏళ్లు అయినా ఆయన చేసిన కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రంగా అభిమానులు, కాపు నేతలు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి

### వైసిపి నేతల విమర్శలను నమ్మొద్దు: ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి



**పలమనేరు పెన్ పవర్ జులై 04**

ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే మంచి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి అన్నారు.పలమనేరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సత్యగంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను ఆయన వివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేశారు.అదేవిధంగా ప్రజల వ్యక్తిగత మరియు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించారు.ఇలా ఉండగా వార్డులో అడుగడుగునా ఆయనకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైకాపా అర్ధరహిత విమర్శలు చేస్తున్నదన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు పరచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి మరోమారు సంక్షేమ ప్రభుత్వం అని నిరూపించు కుందన్నారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ప్రజాభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి మంచి ప్రభుత్వమని ఇప్పటి వరకు తాము చేసిన మంచి పనులను ప్రజానికానికి వివరించేందుకే.. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.వి.బాలాజీ,ఆర్బిసి కుట్టి,గిరిబాబు, సుబ్రహ్మణ్యంగౌడ్, నాగరాజు, ఖాజా, బీఆర్సి కుమార్,కిరణ్, రూపేష్,సుదర్శన్ బాలాజీ,సురేష్ లతో పాటు జనసేన నాయకులు దిలీప్, హరీష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలిదశ విజయం

### టిడిపిమండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు

**బిట్రగుంట పెన్ పవర్ - జులై 4**

ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట క్రిష్ణ రెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ లో 186వ బూత్ నందు శుక్రవారం "సుపరిపాలన కార్యక్రమం" ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, గ్రామాభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం అందించే సేవలను ఇంటింటికీ చేర్చే మహోన్నత లక్ష్యంతో ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు , కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, బూత్ కో ఇంచార్జి పేట శ్రీధర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తోట ప్రసాద్ , అడపా ప్రసాద్, పొట్టేళ్ల హరిబాబు బంక జయరాజు, శివ కోటయ్య, సుజన్, గౌతమ్, ఎస్కే రఫీ, చిలకా జానకి రామయ్య, షేక్ అఖిల్ , బొడ్డు ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, పార్టీ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాలల మూసివేతపై సి.ఐ.టి.యు ఆందోళన

**గూడూరు,పెన్ పవర్,జులై 4**

తిరుపతి జిల్లా గూడూరు మండలంలో తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పాఠశాలల మూసివేతపై సి.ఐ.టి.యు నాయకులు ఎంఇఓ డి.రవీంద్రబాబును శుక్రవారం కలిశారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పాఠశాలలు పునరుద్ధరించాలని కోరారు. తల్లిదండ్రులు జులై 10 వరకు గడువు కోరినట్టు ఎంఇఓ తెలిపారు. రవాణా సౌకర్యం లేని కారణంగా తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపడంలో వెనుకడుగులు వేస్తున్నారని, విద్యార్థుల రవాణా ఖర్చులకు రూ.3000 చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు వెల్లడించారు. పాఠశాలలు పక్కనే అదనపు గదులు నిర్మించి, ఉపాధ్యాయుల నియామకం చేయాలని సి.ఐ.టి.యు నాయకులు డిమాండ్ చేశారు.



## భవిష్యత్తులో పలమనేరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది

### ఎమ్మెల్యే అమరనాథరెడ్డి




**పలమనేరు పెన్ పవర్ జులై 04**

భవిష్యత్తులో పలమనేరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,కావున యువత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో రాణించాలని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని శ్రీవర్రచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఎంప్లాయి మెంట్ ఎక్స్చేంజ్,సీడప్ సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని యువత నుద్దేశించి ప్రసంగించారు. ఇక్కడి పలమనేరు వాతావరణం రాష్ట్రంలో ఎక్కడా లేని కారణంగా మంచి పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు.కాబట్టి యువత టెక్నీకల్ ఎడ్యుకేషన్ పై దృష్టి సారించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ జాబ్ మేళాలో 20బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 489 మంది హాజరయ్యారు,అందులో 178 ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.వెంకటేసులు,ఏపీ యెస్.యెస్.డి.సి జిల్లా ప్లేసమెంట్ అధికారి చైతన్య,సీడెప్ -జిల్లా ప్లేసమెంట్ అధికారి లోకేష్,ఏపీ ఎస్.ఎస్.ఎస్.డి.సి ఎన్ టి ఓ పవన్ కుమార్, ఏ.డి.ఎస్.డి.ఓ ఏకాంబరం,హెచ్.ఆర్.మరియు ఎమ్.ఎల్.ఎస్. వేణు మరియు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ అబ్దుల్,రసూల్, సిసింద్రి,రాజా, సుబ్రహ్మణ్యం, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు.



**తిరుచానూరు/పెన్ పవర్/జూలై 04**

తిరుచానూరు శ్రీ పద్మావతి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సేవా సమాజం లో కన్యకాపరమేశ్వరి అమ్మవారు శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని సర్వాంగు సుందరంగా అలంకరించారు. ఆషాఢ మాసం అంటే ఆడవారికి ప్రత్యేకం అటువంటి మాసం లో ఆర్యవైశ్యుల కుల దేవత అయిన శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి శ్రీ పద్మావతి ఆర్య వైశ్య మహిళా మండలి మహిళా కిరణాలు ఎంతో భక్తి శ్రద్ధలతో కూరగాయలతో శాకాంభరి అలంకారం చేసి అమ్మవారిని కొలిచారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి ఆర్యవైశ్య ఎన్ ఏ స్ కార్యవర్గం, మహిళలు ఇందిర, శైలజ, సూర్యకుమారి, స్వర్ణలత, రమ్య, ప్రతిమ, అపర్ణ, పావని, కళ, కావ్య,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పీర్ల పండగ
## మౌలాల స్వామి -కాసిం పేరా స్వామి...



**సీతారాంపురం పెన్ పవర్ -జూలై 4**

స్థానిక కోట వీధి నందు గల మౌలాల స్వామి ఖాసిం పేరా స్వామి పీర్ల పండుగ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో సీతారాంపురం మండలమే కాక నలుమూల నుంచి వచ్చి ఈ పేర్ల పండుగను జరుపుకుంటారు. ఎవరికి సంబంధించిన పీర్లను తయారు చేసుకుని పోరాహోరీగా ఈ యొక్క మౌలాల స్వామి కాశీం పేరా స్వామి పీర్లను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. శనివారం నాడు గుండం ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో భక్తులందరూ గుండం తొక్కి ఆదివారం నాడు జరిగే ఊరేగింపులో భక్తులు నలుమూల నుంచి వచ్చి ఈ యొక్క ఊరేగింపు ని తిలకిస్తారు. తర్వాత ఆ పీర్లను బావిలో ముంచుతారు. ఈ కార్యక్రమంలో ... పసుపులేటి వికాస్ బాబు. భోగినేని కాశీరత్తయ్య ( గాంధీ).. తోట ఏడుకొండలు. కిరణ్ కుమార్. తోట నవీన్. సుభాని. తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ

**పలమనేరు పెన్ పవర్ జులై 03,**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశావ్యాప్తంగా జులై 05వ తేదీన లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ అన్నారు.ఈసందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కోర్టులలోదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పరిష్కరించబడిన సివిల్,క్రిమినల్,చెక్ బౌన్స్,బ్యాంకు, టెలికామ్ మరియు మునిసిపల్ శాఖలకు సంబందించిన ప్రీ లిటిగేషన్ కేసులన్నీ రాజీ చేసుకోవచ్చున్నారు.ఈ సువర్ణ అవకాశాన్ని కాక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని,రాజీ మార్గమే రాజమర్గం అని తెలిపారు.ఈ లోక్ అదాలత్ ల ద్వారా కేసులని పరిష్కరించు కుంటే సమస్య పూర్తికావడంతో పాటు అప్పీలు చేసుకొనే అవకాశం కూడా ఉండదని తెలిపారు.ఈ లోక్ అదాలత్ ద్వారా పొందే అవార్డు కాపీలు సుప్రీం కోర్టు జడ్జిమెంట్ తో సమానమని తెలిపారు.పలమనేరు కోర్టు ప్రాంగణంలో రెండు బెంచులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.



# అప్పుడు అరాచకం...ఇప్పుడు అభివృద్ధి.

## సర్వేపల్లి అభి వృద్ధే లక్ష్యంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

## ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్.

**వెంకటాచలం, (పెన్ పవర్) జూలై 4**

వెంకటాచలం మండలం తాటిపర్తిపాళెంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, దావా పెంచలరావుతో కలిసి గ్రామంలో పర్యటించిన రవిచంద్ర. మీడియాతో రవిచంద్ర మాట్లాడుతూ..... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటించడం చాలా ఆనందంగా ఉంది. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆత్మీయత చూపుతూ ఆదరిస్తున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపోటములతో సంబంధం లేకుండా సుదీర్ఘ కాలంగా సర్వేపల్లి నియోజకవర్గ అభి వృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. తాటిపర్తిపాళెం గ్రామంలో ఎక్కడ చూసినా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాల హయాంలో చేసిన పనులే కనిపిస్తున్నాయి. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన రోడ్లు ఎంతో పటిష్టంగా ఉండగా గత వైసీపీ ప్రభుత్వ పాలనలో వేసిన రోడ్లు అప్పుడే రూపుకోల్పోతున్నాయి. పట్టాపొలంలో బలవంతంగా డ్రైన్లు నిర్మించారని ఓ మహిళ వాపోయారు..మరో ఇంటి వద్ద డ్రైన్ ఎందుకు నిర్మించారో తెలియని పరిస్థితి. అభివృద్ధి పేరుతో అడ్డగోలు పనులు చేయడంతో పాటు ప్రజలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా వైసీపీ నేతలు పనిచేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లన్నింటిని చక్కదిద్దే పనిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఉన్నారు. సర్వేపల్లి అభివృద్ధే లక్ష్యంగా సోమిరెడ్డి ముందుకు సాగుతున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఆర్థికంగా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ను రూ.4 వేలకు పెంచారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా లబ్ధి చేకూర్చారు. ఒక్కో బిడ్డకు రూ.13 వేలు, స్కూలు అభివృద్ధికి రూ.2 వేలు చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. రైతుల కోసం త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సహకారంతో సర్వేపల్లిలో పర్యాటక ప్రాజెక్టులను చేపట్టేందుకు కూడా సన్నాహాలు చేపట్టారనీ అన్నారు.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 4**

శ్రీ కాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో పెద్దకన్నలి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఒక్కొక్కరిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామస్తులు సమస్యలను పరిష్కరించాలని కోరగా తక్షణమే పరిస్కారం చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ జగన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అధోగతిపాలు చేసారని దుయ్యబట్టారు. రాష్ట్ర విభజన నష్టం కన్నా, జగన్ ఐదేళ్ల పాలన లోనే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమాన్ని ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. మండలంలో గోపాలన్న చేసిన అభివృద్ధి తప్ప ఎం లేదని,గత అయిదేళ్ళలో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నాయకులు అభివృద్ధి తప్ప మండలం అభివృద్ధి చెందలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గ్రామలలో సి.సి రొడ్లు నిర్మాణం,రైతులకు గోకులం షెడ్లు నిర్మాణం,సబ్సిడీ పై డ్రోన్లు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తీసుకొస్తున్నాం అన్నారు. రైతులకు అన్న దాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పి-4ను అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తూ, మంచి ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్న ప్రభుత్వం మాది అన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.13 వేలు, డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పరీక్షలు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు నిర్మించామన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. త్వరలో రైతు బంధు రూ.20 వేలు అందిస్తామన్నారు. ప్రతి రైతుకు పంటల భీమా అందిస్తున్న ప్రభుత్వం మాదన్నారు. మామిడి రైతులకు రూ.4 రూపాయలు అదనంగా ఇచ్చామన్నారు. రైతు పంట సాగుకు కావలిసిన అన్ని పరికరాలు సబ్సిడీ పై అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్నలి ప్రతాప్ రెడ్డి,మాజి జడ్పటిసి వెంకటచలం, ఉన్నం ప్రసాద్ నాయుడు, బొనుపల్లి రాజేంద్ర,మురళి నాయుడు, ఎలక్ట్రికల్ డి.ఇ సుధాకర్, మండల అధికారులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలమనేరు నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

### అభివృద్ధి ప్రణాళికా సమావేశంలో ఎమ్మెల్యే అమర్

**పలమనేరు పెన్ పవర్ జులై 04,**

పలమనేరు నియోజకవర్గ అభివృద్ధి అంశంలో అధికారులు చేపట్టే అభివృద్ధి ప్రణాళిక భవిష్యత్ తరాలకు ఓ వరంగా నిలవాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర విజన్- 2047లో భాగంగా నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక సమావేశం పలమనేరు మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ అధికారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... రానున్న నాలుగేళ్లలో నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందేలా అధికారులు కృషిచేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ఇందుకోసం స్థానికంగా ఉన్న వనరులను, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు అభివృద్ధి ప్రణాళికలు గ్రామస్థాయి నుంచి రూపొందించాలన్నారు. ప్రధానంగా పలమనేరు ప్రాంతం వ్యవసాయంతో ముడిపడిన ప్రాంతమని కాబట్టి ఇక్కడి అనుకూలతలకు అనుగుణంగా ప్రణాళికలు చేయాలన్నారు.పీ-4 విధానం మేరకు గ్రామాల సమగ్ర సమాచారం సేకరించి బంగారు కుటుంబాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు పాడి పరిశ్రమ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతం అని ఆ దిశగా



ఆలోచనలు చేయాలన్నారు.మంచి రోడ్డు కనెక్టివిటీ ఉండడంతో పెట్టుబడులు, పరిశ్రమలు ఈ ప్రాంతంలో పెట్టే అవకాశాలపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మీరు రూపోందించే ప్రణాళికలు భవిష్యత్ తరాలకు ఓ వరంగా మారి యువత జీవితాల్లో మార్పును తీసుకురావాలన్నారు. 2047 విజన్ లక్ష్యాన్ని నియోజకవర్గం చేరుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఎ పీడి శ్రీదేవి,ఆర్డివో భవాని,మున్సిపల్ కమిషనర్ ఎన్వి రమణ రెడ్డి,తహసీల్దార్ లు ఇన్భనాథన్,హనుమంతు నాయక్,ప్రసన్న కుమార్,ఎంపిడివోలు బాలాజీ,భాస్కర్, సురేష్,ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.


## వి ఎస్ యుకు ఏపీఎస్ఆర్టీసీ బస్ సర్వీసు.



**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 04**

కాకుటులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కు ఏపీఎస్ఆర్టీసీ బస్ సర్వీసులు ప్రారంభించబడ్డాయి. ఈ బస్సు సర్వీసు ప్రారంభ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సురేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఊపి బస్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ..... కాకటూరులో విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి విద్యార్థులు స్టాఫ్ సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడటం అనుగుణంగా ప్రభుత్వ బస్సు సర్వీస్ కోసం ఎన్నోసార్లు ప్రయత్నించిన సఫలీకృతం అవ్వలేకపోయామన్నారు ఇప్పుడు ప్రస్తుత కలెక్టర్ ఓ ఆనంద్ సూచనల మేరకు ప్రస్తుత ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి సహకారంతో నెల్లూరు డిపో వన్ మేనేజర్ శ్రీ కె.వి మురళి కృష్ణ మరియు అసిస్టెంట్ మేనేజర్ నెల్లూరు డిపో వన్ ఎం సునీత సహకరించి బస్సు సదుపాయం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బస్సు సదుపాయం వల్ల విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు పనిచేస్తున్న స్టాఫ్ కు ఎంతో మేలు చేకూరుతుంది అన్నారు. చొరవ తీసుకొని బస్సు సౌకర్యం యూనివర్సిటీకి రావటానికి సమన్వయం చేసిన వి ఎస్ యు ఎన్ ఎస్ ఎస్ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ..... యూనివర్సిటీకి బస్సు సౌకర్యం కల్పించడం తమ బాధ్యత అని మరియు ఏపీఎస్ఆర్టీసీ నుంచి తాము చేయగలిగినదంతా ఇప్పుడు చేయడానికి ముందు ఉంటామన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వామిగా చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు డిపో 1 మేనేజర్ శ్రీ కె.వి మురళీకృష్ణ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయట గల కారణాలను విపులంగా అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం యూనివర్సిటీ ఉన్నతాధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 06 నుండి 08 వరకు జ్యేష్ఠాభిషేకం.



**తిరుపతి/పెన్ పవర్/జూలై 04**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 06 నుండి 08వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. ప్రతి ఆషాఢ మాసంలో తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదటి రోజు జూలై 06న ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి కైంకర్యాలు శతకలశ స్నపనం, మహాశాంతి హోమం చేపడుతారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, సమర్పణ, బ్రహ్మఘోష తదితర కార్యక్రమాలు వేడుకగా జరుగనున్నాయి. జూలై 07వ తేదీ రెండో రోజున ఉదయం సాంప్రదాయబద్ధంగా కైంకర్యాలు జరిగాక శాత్తుమొరాయి, ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం ఉభయ నాంచారులతో స్వామివారు నాలుగు మాడా వీధులలో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జూలై 08వ తేదీ మూడో రోజున తిరుమంజనం, సమర్పణ, కవచ ప్రతిష్ట తదితర కార్యక్రమాల అనంతరం సాయంత్రం కవచ సమర్పణ చేపడుతారు. సాయంత్రం 5.30 %--% 6.30 గం.ల వరకు ఉభయ నాంచారులతో శ్రీవారు నాలుగు మాడ వీధులలో విహరిస్తారు.

## మండలం లోని అయ్యవారిపల్లి లో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

### సమాచారం తెలిపినా పట్టించుకోని సంబంధిత అధికారులు

### జెసిబి నిర్వాహకులదే కీలక పాత్ర....!

**సీతారాంపురం పెన్ పవర్ జులై 4**

బసినేనిపల్లి గ్రామానికి చెందిన జెసిబి మిషన్ కి నెంబర్ ప్లేట్ ను తొలగించి దర్జాగా మట్టి తవ్వకాలు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. ఏవిధమైన అనుమతులు లేకుండానే నాళా చట్టానికి తిలోదకాలిచ్చి అక్రమ మట్టి రవాణాతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలో బసినేనిపల్లి గ్రామానికి చెందిన ఓ జెసిబి కి నెంబర్ ప్లేట్ ను తొలగించి అక్రమ మట్టి తవ్వకాలను నిర్వహించారు. అక్రమ మట్టి తవ్వకాలు తరలింపుకు జెసిబి నిర్వహకులే కీలకపాత్ర పోషిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఎవరికైనా మట్టి కావాల్సి ఉన్నా జెసిబి నిర్వాహకులను సంప్రదిస్తే సరిపోతుందని వినికిడి వినపడుతుంది. అందులో భాగంగా అయ్యవారిపల్లి లోని ఓ ప్రభుత్వ భూమిలో శుక్రవారం అక్రమ మట్టి తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగాయి. రెవెన్యూ తో సహా పలు శాఖల అధికారులకు తాయిలాలు అందించి యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్ల భారీగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ భూములు మరియు ప్రభుత్వానికి సంబంధించిన ఆదాయ వనరయినప్పటికీ యథేచ్ఛగా మట్టి మాఫియా జెసిబి మిషన్ల ద్వారా తవ్వుకుంటున్నారు. రెవిన్యూ ప్రదేశాలలో మట్టిని తరలించేందుకు రెవిన్యూ శాఖకు తగిన చలానా రుసుము చెల్లించాల్సి ఉన్నా అటువంటి పరిస్థితి మండలంలో లేదు. దాని వలన ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయల మేర గండి ఏర్పడుతుంది. జిల్లాలో ఎక్కడ అక్రమ మట్టి తవ్వకాలు జరిగినా కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా ఏ మాత్రం బేఖాతర్ చేయకుండా అక్రమార్కులకు ఆటంకం కలిగించకుండా అధికారులు నడుచుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులకు సమాచారం ఇచ్చినా అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**మాచర్ల జులై 04 (పెన్ పవర్)**

సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ సైబర్ క్రైమ్ చీఫ్ అడ్వైజర్ ప్రదీప్ కుమార్ కొత్తపల్లి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ యనమదల వెంకటరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పలువురు సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్ ఫోన్ లోని తెలియని యాప్ లను డౌన్లోడ్ చేసుకోకూడదన్నారు. ఏటీఎంల వద్ద డబ్బులను విత్డ్రా చేసే సమయాలలో పాస్వర్డ్ ను ఎవరికి కనిపించకుండా ప్రెస్ చేయా లన్నారు. ఎప్పుడైనా సైబర్ క్రైమ్ కి బాదితులైనట్లైతే దగ్గరలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని, ఆన్లైన్ మోసాల నుండి జాగ్రత్తగా ఏవిధంగా ఉండాలనే విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. సైబర్ క్రైమ్ విభాగంలో ఉద్యోగ అవకాశాలగురించి విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, ఏ ఎస్ ఐ రమేష్, కళాశాల డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరి అవతారంలో అమ్మవార్లు





**మాచర్ల జులై 04 పెన్ పవర్**

మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ 2 లైన్లోని పోలేరమ్మ వారి గుడిలో ఈరోజు ఆషాడ మాసంలో అమ్మవారు లకు శాకంబరీ దేవి అవతారాలతో అలంకరించిన మహిళలు. ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న పోలేరమ్మ. కనకదుర్గమ్మ. నీలంపాటి అమ్మవారు. శాకాంబరి అవతారాలతో దర్శనమిస్తున్న దేవతలు ఉదయం నుంచి అమ్మవారి సేవలో భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొన్న మహిళలు.

## పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు !

### రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య !

### ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి



**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 04:**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య భజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వర ప్రసాదరావు తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అనేక మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని డా. కొల్లూరి అన్నారు. నేటి రాజకీయ యువ నాయకులు రోశయ్య గారి ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వర ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు బోదినపల్లి శ్యాం ప్రసాద్ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద ఆలపాటి లక్ష్మి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు కోశాధికారి పొన్నూరు అపర్ణ పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వంకదారు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వం ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామ రక్ష.. ఉన్మాదులకు పెద్ద శిక్ష: ప్రత్తిపాటి

### గత ఐదేళ్లు ఆయన్ని వద్దను కున్నందుకు ప్రజలు చాలా నష్టపోయారు

### చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు సర్వం కోల్పోయేవారు

### యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**

కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం.. చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు శ్రీరామరక్ష అయితే.. వైసీపీకి పెద్ద శిక్ష అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. గుత్తావారిపాలెంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు.. డ్రైనేజ్ లు, కారుచోలలో రూ.25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణం, గ్రామ సచివాలయం, ఆరోగ్యకేంద్రం మరమ్మతు పనులకు గ్రామస్తులతో కలిసి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి, అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. గత పాలకుల విధ్వంస, దుర్మార్గపాలన తాలూకా చేదు జ్ఞాపకాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్న ప్రత్తిపాటి, చంద్రబాబు నాయకత్వం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రజలు ఊహించని మేలు జరుగుతుందన్నారు.

**గత పాలకుల లోపభూయిష్టసర్వే వల్ల భూ సర్వే సమస్యలు...**

సంవత్సరంలో చేసిన మంచిని ప్రజలు గ్రహించాలని, జరగబోయే మంచిని స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు ఆస్తులు.. భూములు కోల్పోయి రోడ్డునపడేవారని ప్రత్తిపాటి చెప్పారు. భూముల సర్వే గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి.. గత పాలకులు చేసిన లోపభూయిష్ట సర్వేవల్లే సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు.

**ముక్కూ..ముఖం తెలియనివారికి ఓట్లేసి నష్టపోయారు..**

గుత్తావారిపాలెంలో ఒక్కపని చేయకపోయినా.. గ్రామస్తుల ముక్కూ..ముఖం తెలియనివారికి గతంలో ఓట్లు వేసి తప్పుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఎక్కడినుంచో వచ్చిన వారికి ఓట్లు వేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. ఏనాడూ గ్రామాల గురించి పట్టించుకోని వారు.. పల్లెల కోసం పైసా ఖర్చుపెట్టనివారిని దగ్గరకు రానిస్తే, ఎంత నష్టపోయారో గత ఐదేళ్లలో అందరూ అనుభవించారని, మరలా అలాంటి తప్పులు చేయకుండా ప్రజలు జాగ్రత్త పడాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

**చంద్రబాబును వద్దనుకున్నందుకు చివరకు ఆస్తులు కోల్పోయారు..**

చంద్రబాబును వద్దనుకున్నందుకు రాష్ట్రం, ప్రజలు ఐదేళ్లు దారుణమైన దుస్థితి అనుభవించారని, అధికారంతో ప్రజల... ప్రభుత్వ ఆస్తులు కాజేయడం తప్ప గత పాలకులు చేసిందేమీ లేదన్నారు. తమకు గిట్టనివారి భూముల్ని కావాలనే నిషేధిత భూముల జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు.. కష్టాల నుంచి ప్రజలు ఏడాదిలో ఊపిరిపీల్చుకొని, ప్రశాంతంగా జీవిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజవకర్గంలోని పొగాకు నిల్వలన్నీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించే బాధ్యత తనదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయిస్తామని స్పష్టంచేశారు. మీరు కోరినవేకాకుండా.. కోరనవి కూడా చేస్తామని, ఎవరు మీకోసం పనిచేస్తున్నారో ఆలోచించాలని ప్రత్తిపాటి ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, ముద్దన నాగేశ్వరరావు, కందిమల్ల రఘురామారావు, కోటయ్య, షేక్ గోడే, సాంబశివరావు, గుత్తా వెంకటేశ్వర్లు, పోపురి వెంకయ్య, శివరామకృష్ణ, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించండి : ప్రత్తిపాటి

### ప్లాట్ల కేటాయింపులో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించిన ప్రత్తిపాటి

### ఆటోనగర్ సమస్యలపై వెంటనే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్, ఇతర అధికారుల్ని ఫోన్లో సంప్రదించిన ప్రత్తిపాటి.

### ప్రత్తిపాటి స్పందనపై సంతోషం వ్యక్తం చేసిన మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ నాయకులు, కార్మికులు.

### స్థానిక క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**

ఆటోనగర్‌లో గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్లమరమ్మతులు చేపట్టి.. పిచ్చిచెట్లను తొలగించి.. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, అదనంగా 3.50 ఎకరాలు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని పట్టణపరిధిలోని ఆటోనగర్ కార్మికులు, మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిని కోరారు. అలానే చిలకలూరిపేట ఆటోనగర్లో 318 ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, స్థానికేతరులకు ఇవ్వడంవల్ల సమస్యలు ఏర్పడతాయని కార్మికులు ప్రత్తిపాటికి తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులతో పాటు, ఆటోనగర్ వర్కర్స్ ఆయనకు తమ సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. కార్మికులు చెప్పింది శ్రద్ధగా విన్న ప్రత్తిపాటి.. సమస్యల పరిష్కారం దిశగా వెంటనే స్పందించారు. అప్పటికప్పుడే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్మికుల తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు తమకు పంపిస్తానని, వెంటనే తమరు వాటిపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి డైరెక్టర్ని కోరారు. ముఖ్యంగా స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, ఇతర ప్రాంతాలవారిని ఆటోనగర్ లోకి అనుమతించవద్దని, ఇప్పటికే ఎవరికైనా ప్లాట్లు కేటాయిస్తే వాటిని రద్దుచేయాలని ప్రత్తిపాటి అభిషేక్ చక్రవర్తికి సూచించారు. ఎమ్మెల్యే సూచనలపై స్పందించిన డైరెక్టర్... వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. ఆటోనగర్ విస్తరణ కోసం అవసరమైతే అదనంగా భూమి సేకరించాలని ప్రత్తిపాటి స్థానిక ఎమ్మార్వోకు సూచించారు. ఆటోనగర్ సమస్యలపై ప్రత్తిపాటిని కలిసిన వారిలో సాంబశివరావు (బుజ్జి మేస్త్రీ), కొండలు, నభీఖాన్. టింకర్ బాబు, ఏపీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహారావు ఉన్నారు.

**ఆటోనగర్ ఏర్పాటుచేసిందే టీడీపీ ప్రభుత్వం..**

చిలకలూరిపేట కార్మికుల కోసం టీడీపీ ప్రభుత్వంలోనే ఆటోనగర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 2014-19 మధ్యనే అర్హులైన కార్మికులకు ప్లాట్లు కేటాయించి, అన్నిసౌకర్యాలు కల్పించి పనులు చేసుకునేలా చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆటోనగర్ ను పూర్తిగా నిర్లక్ష్యంచేసి, కనీస వసతులు కూడా లేకుండా చేసి, కార్మికుల్ని కష్టాలపాలు చేసిందని ప్రత్తిపాటి చెప్పారు.

**ఆటోనగర్ వర్కర్స్ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతాను..**

త్వరలోనే ఆటోనగర్ కు వచ్చి పరిశీలించి, అక్కడి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి అయినా ఆటో వర్కర్స్ కు న్యాయం చేస్తానని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ప్రత్తిపాటి స్పందనపై సంతోషం వ్యక్తంచేసిన మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు.. కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు. గ్రీవెన్స్ లో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల యంత్రాంగం దృష్టిపెట్టాలని, ముఖ్యంగా తల్లికి వందన లబ్ధి పొందడంలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బందుల్ని త్వరితగతిన పరిష్కరించాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

## ఘనంగా వెంకయ్య వర్ధంతి -దయనీయ స్థితిలో మనుమరాలు భవాని





**వేటపాలెం, పెన్ పవర్, జులై 04**

జాతీయ త్రివర్ణపతాక రూప శిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలు వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగా జరిగాయి. చీరాల మండలం దేవాంగపురిలోని వెంకయ్య మనవరాలు భవాని గృహంలో జరిగాయి. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీఅధ్యక్షులు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వాతంత్ర సమరయోధునిగా ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. కృష్ణాజిల్లా దివి తాలూకా పెద్ద కల్లేపల్లి గ్రామంలో 18 78 జన్మించారని తెలిపారు. ఉన్నత చదువులు చదివిన ఆయన చరిత్ర అధ్యాపకుడిగా లీడర్ గా పని చేసి విద్యార్థులనుఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దేందుకు కృషి చేశారని వివరించారు. స్వాతంత్ర పోరాటంలో అలనాటి మేటినాయకులతో ఎంతో పరిచయం ఉందని వివరించారు. వెంకయ్య మనవరాలు భవాని దీనస్థితిలో ఉన్నదని, అనారోగ్యానికి గురై కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇంటి నిర్మాణం జరిగిన అది శిథిలావస్థకు చేరిందని వివరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని వారిని అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీతారామయ్య భవాని దంపతులను వేటపాలెం రోటరీ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏవి సురేష్ బాబు, కార్యదర్శి అక్కల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశం.. ఇంటింటికీ ప్రభుత్వ ఫలాలు..

### సర్వేపల్లి ఎమ్మెల్యే ...సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.





**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 4**

సర్వేపల్లి నియోజకవర్గంలో ఉత్సాహవంతంగా కొనసాగుతున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం.మూడో రోజు వెంకటాచలం మండలం తాటిపర్తిపాళెంలో పర్యటించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు దావా పెంచలరావు. ఇంటింటికీ వెళ్లిన టీడీపీ నేతలకు ఆత్మీయ ఆహ్వానం పలికిన తాటిపర్తిపాళెం వాసులు. టీడీపీ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, రానున్న అమలు చేయబోతున్న పథకాలు, చేపట్టబోతున్న పనులను ప్రజలకు వివరించిన సోమిరెడ్డి, బీద, డాక్టర్ జెడ్ శివప్రసాద్.

## నాయుడుపేటలో చాగంటి కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 4**

నాయుడుపేట పట్టణంలో శుక్రవారం చాగంటి సత్సంగం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గడియారం సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చాగంటి సత్సంగం కమిటీ సభ్యులు మెంటా మల్లికార్జున,గూడూరు కిషోర్ కుమార్,బాబు రెడ్డి, అవధానం సుధీర్,రాజేష్,సూర్య, కిరణ్,సురేష్ స్వామి,కొప్పోలు సుబ్రమణ్యం,అంకయ్య,శశి తదితరులు పాల్గొన్నారు.